# సంక్షిప్త వార్తలు

ఆగష్టు నెల సువార్తికుల సదస్సు 27వ తేదీన భీమవరం (ప॥గో॥ జిల్లా)లో క్షేమాభివృద్ధికరంగా జరిగెను. ఆయా జిల్లాలయందు క్రీస్తు రాజ్యవ్యాప్తిలో అలుపెరుగని సువార్తికుల సమక్షంలో "రక్షింపబడుటకు మానవుడు ఏమి చేయవలెను? నేడు రక్షింపబడుటకు లేఖనములు పరిశోధించవలెనా? అను ప్రాముఖ్యమైన అంశము చర్చించబడెను.

సమావేశమునకు సోదరులు జాషువా గూటం గారు అధ్యక్షులుగా నుండి చర్చను సమర్ధవంతముగా నడిపించిరి. సోదరులు యన్.రవికుమార్, వి.చిన్నయ్య, డి.శ్రీరాములు, జి.షద్రక్, డి.ఇశ్రాయేలురాజు, వి.హిట్లర్, యన్.ఏలీయా, పి.జె.కృపాలిని, మరియు జాషువా గూటం గార్లు పై అంశముపై చక్కని వర్తమానమును అందించిరి.

"లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించు చున్నారు. అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" (యోహాను 5:39). లేఖనముల ప్రాముఖ్యమును గూర్చి వివరించుచు క్రీస్తు పలికిన మాటలివి. బెరయ వారు ప్రతిదినమును లేఖనములను పరిశోధించుచు వచ్చిరి. గనుక "ఘనులు" గా పిలువబడిరి. పౌలును సీలయును చెప్పిన సంగతులే ఆలాగున్నవో లేవో అని లేఖనములను పరిశోధించారంటే లేఖనముల ప్రాముఖ్యమును వారెరిగిన వారుగా కనపడుచున్నారు. క్రీస్తుయేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము కలిగించునవి లేఖనములని పౌలు తిమోతికి బోధించెను (అ.కా. 17:11; 2తిమోతి 3:14-15). లేఖనములు దైవావేశము వలన కలిగినవి (2తిమోతి 3:16). మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2పేతురు 1:20).

నేటి మానవులు లేఖనముల ప్రాముఖ్యమును విస్మరించి మానవుల మనోభావాలపై, సాక్ష్యములపై, తలంపులపై ఆధారపడి దైవ సంకల్పానికి

పిల్లలకు చెందును. "దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1యోహాను 5:4). "మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1కొరింథీ 15:57).

- విక్టర్ యమ్, ఎస్క్యు (T VC )

## దేవునియందు విశ్వాసము కలిగియుండుట న్యాయసమ్మతమే

( It is Reasonable to believe in God )

మనమందరము అవిశ్వాస ప్రపంచములో జీవించుచున్నాము. సర్వసృష్టికర్తయైన దేవుని యందలి విశ్వాసము ఆధునిక విజ్ఞానశాస్త్రము ఏకీభవించుటలేదని చాలామంది భ్రమించుచున్నారు; యిందుకు గల కారణమొక్కటే వారందరు సాతాను యొక్క అసత్య బోధను నమ్ముచున్నారు. ఈ విధముగా ఆలోచించుట సత్యవిరుద్ధమై యున్నది. ఎందుచేతనంటే విజ్ఞానశాస్త్రమంతయు దేవునివలన కలిగినదే. ఈ క్రింది అంశములను పరిశీలించినట్లైతే దేవుడున్నాడో లేదో మీరే గ్రహించగలరు.

ఒకడు ఒక అందమైన ఇల్లు చూసాడనుకొందాం. చూచిన వెంటనే యీ యిల్లు యింత అందముగా ఎలా వచ్చిందబ్బా అనుకుంటాడా లేక యింత అందముగా ఎవరు కట్టారబ్బా అనుకుంటాడా? జ్ఞానమున్న ఎవడైనా సరే ఎలా వచ్చిందని ప్రశ్నించడు. ఎందుచేతనంటే ఆ గృహనిర్మాణమునకు ఒక శిల్పి (Engineer) యొక్కరూపకల్పన (Planning) అవసరమైయున్నది. ఆ ఇంజనీరు సజీవముగా వున్నప్పుడే యీ విధమైన రూపకల్పన చేయగలడు. అతడు సజీవుడు కానియెడల యిహలోక సంబంధముగా ఆలోచించలేడు. అనగా జీవమున్నవాడే జీవసంబంధమైన వాటిని సృష్టించగలడు. ఈ ప్రపంచమునకు కూడా యీ

సిద్ధాంతము వర్తించుననేది సర్వజన సమ్మతమై వున్నది. కావున యీ సృష్టికి జీవము కలిగిన సృష్టికర్త అవసరమై వున్నాడు. ఆయనే దేవుడు. "ప్రతి యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును; సమస్తమును కట్టినవాడు దేవుడే" (హెబ్రీ 3:3).

ఒకజీవి పుట్టాలంటే అందుకు మరియొక జీవి అవసరమని జగమెరిగిన సత్యము. జీవినుంచి మరియొక జీవి వుద్భవించటము విజ్ఞానశాస్త్ర సంబంధమైన విషయమని 19వ శతాబ్దములో ఫ్రెంచి దేశానికి చెందిన విజ్ఞానశాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ ఋజువుచేసారు. ఈ విషయము యింగిత జ్ఞానముతో పరీక్షించి నట్లైతే మనకు తెలియనిదికాదు. సృష్టిలో ఏదీ దానంతటదే రాదు.- అందుకొక నిర్మాణకర్త అవసరమై వున్నాడు. ఆయనే దేవుడు. యూరపులోని మధ్యయుగానికి చెందిన మానవులంతా వారి అజ్ఞానముతో సృష్టిఅంతా దానికదే వచ్చిందని నమ్మారు. ఇది ఎలా సాధ్యము? ప్రాణముకలిగినదేదైనా మరియొక ప్రాణిద్వారా రావలసినదే గదా? ఉదాహరణకు ఒక చెట్టు మొలవాలంటే, ఆచెట్టుకు సంబంధించిన విత్తనము నాటవలసివుంది. ఆ పని మనుష్యులవలన గాని, జంతువుల వలన గాని, పక్షులవలన గాని, గాలివలన గాని, నీటివలన గాని జరగాలి. అంటే ఆ విత్తనములో వున్న ప్రాణము మార్పుచెంది చెట్టురూపములో మరియొక ప్రాణిగా రావాలంటే అందుకు ప్రాణము కలిగిన మానవులు గాని, జంతువులు గాని, పక్షులుగాని, గాలిగాని, నీరుగాని అవసరమై వున్నది. అంటే ప్రాణముకలదే ప్రాణము కలిగిన వేరొకదానిని సృష్టించగలదు. అనగా పైన చెప్పిన యీ ప్రాణముగలవన్ని మరియొక ప్రాణము ద్వారా రావలసినవేగదా? ఆ మరియొక ప్రాణి ఎవరై వుండును? వీటన్నిటికంటె గొప్పదై వుండవలసినదే అదే దేవుడు.

మనమంతా కలసి మరియొక సారి ఆలోచించుదాం. సృష్టిలో వున్న యీ జీవపదార్థమంతా వేరొక జీవ పదార్థమునుండి వచ్చినదా లేక జీవరహిత (మృతమైన) పదార్థమునుండి వచ్చినదా? ముందుగా జీవము కలిగిన పదార్థమునకు జీవములేని పదార్థమునకు గల వ్యత్యాసములను పరీక్షించుదాం.

జీవపదార్థము : ప్రాణముకలిగి ఆలోచించే జ్ఞానము కలది.

జీవరహిత పదార్థము (మృతమైనది) : ప్రాణము లేదు గనుక ఆలోచించను లేదు, జ్ఞానము లేదు.

ఒక పక్షి - దాని గూడు - యీ రెంటి విషయము ఆలోచించుదాము.

పక్షి : జీవము కలిగి ఆలోచించగలది.

పక్షి గూడు : జీవరహితమైనది.

యిక్కడ ఒక చిన్న సత్యమును మనము ఆలోచించవలసియున్నది. పక్షి గూడును చేసిందా లేక గూడే పక్షిని చేసిందా? యీ ప్రశ్న ఒక అమాయకుడ్ని అడిగితే వాడు మనలను చూసి నవ్వుతాడు. ఎందుకంటె గూడుకు ప్రాణముందేటి పక్షిని పుట్టించటానికి?అని ఎదురు ప్రశ్న వేస్తాడు. అంటే ప్రాణము కలదే మరియొక ప్రాణముకలదానిని సృష్టించగలదని యీ విశ్వజన విశ్వాసము.

పై విధముగానే మరియొక విషయము కూడా ఆలోచించుదాము.

కారు - దాని డ్రైవరు.

కారు : జీవము లేనిది.

డ్రైవరు : జీవము కలిగి ఆలోచించే జ్ఞానము కలవాడు.

మరైతే కారుని మనిషి (డ్రైవరు) నడుపుతాడా లేక కారే డ్రైవరుని (మనిషిని) నడుపుతుందా ?అని ఎవరినైనా ప్రశ్నిస్తే-యీప్రశ్న విన్న ప్రతివాడు ప్రశ్నవేసినవాడ్ని పిచ్చివాడనుకుంటాడు. ఎందుకంటే ప్రాణములేని కారు ప్రాణము కలిగిన మనిషితో తయారు చేయబడింది. ప్రాణమున్న మనిషిని ఎలా నడుపగలుగుతుంది. కాబట్టి యిది అర్థరహితమైన ప్రశ్న అని అందరికి తెలుసు. కావున యీ సృష్టిలో ప్రాణము కలిగిన ప్రతి జీవి పుట్టుకకు మరియొక గొప్ప ప్రాణి అవసరమై వుంది - ఆగొప్ప జీవము దేవుడే.

దూరమగుచున్న పరిస్థితి కన్పించుచున్నది. కొందరు మానవులు తమకు దర్శనము కలిగినదని ప్రకటించుచూ లేఖనములకు విరుద్ధమైన మరొక మార్గమును లోకమునకు ప్రకటించుచున్నారు.

క్రీస్తు సంఘములైతే లేఖనములు ప్రకటించిన దేవుని సంకల్పమును మాత్రమే లోకమునకు తెలియజేయును. నేడు రక్షింపబడుటకు మానవుడు ఏమి చేయవలెనో దేవుని వాక్యపు వెలుగులో క్రీస్తు సంఘములు విశదపర్చును.

ఎన్ని తీర్థయాత్రలు, ధర్మకార్యములు, పూజలు చేసినను ఒక మానవుడు రక్షింపబడలేడు. ఒక మానవుడు నిత్యజీవము పొందుటకు పరిశుద్ధ గ్రంథమందలి లేఖనములు పఠించి, వాటికి విధేయులగుట అత్యవసరము. ఒకడు రక్షింపబడుటకు లేఖనములయందెట్టి ఆజ్ఞలు కలవో మనము తెలికొనుట ప్రాముఖ్యము. రక్షణ పొందాలని ఆశించిన వ్యక్తి దేవుని వాక్యమును విని (రోమా 10:17), విశ్వసించి (హెబ్రీ 11:6), మారుమనస్సు పొంది (అ.కా. 2:38), క్రీస్తును ఒప్పుకొని (మత్తయి 10:32) పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (అ.కా.2:38). అప్పుడు నీవు క్రీస్తు సంఘ సభ్యుడవగుదువు. క్రీస్తు సంఘములో మరణమువరకు నమ్మకముగ జీవించిన యెడల ఆయన నీకు జీవకిరీట మిచ్చును (ప్రక 2:10). మానవులు రక్షింపబడాలని దేవుని కోరిక, గనుక తన లేఖనముల యందు వారి రక్షణ సమాచారమును వ్రాయించెను. అది మనకు అందుబాటులో ఉన్నది. ఆయన చట్టరీత్యా, న్యాయసమ్మతముగ పనిచేయువాడు. ఆయన ఆదిలో చేసిన ప్రకృతి (భౌతిక) చట్టము యిప్పటికి వరకూ కొనసాగుచున్నది. మానవుడు ఈ ప్రకృతి చట్టమునకు లోబడుచున్నాడు. ఉదా:అతడు గాలి పీల్చుకొనుటకు నిరాకరించిన యెడల అతడు చనిపోవును. ఆయన ఆత్మీయ చట్టమైన లేఖనములను మానవుడు అనుసరించవలెను. అతడు ఈ చట్టమును నిరాకరించినపుడు అతడు ఆత్మీయముగా చనిపోవును.

